VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 299, పేజీలు - 08

సోమవారం, మార్చి 17, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456



## ధనిక రాష్ట్రమైన తెలంగాణను

# కేసీఆర్ దివాలా తీయించారు

**- స్టేషన్ ఘనపూర్ ప్రజాపాలన సభలో రేవంత్**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు. వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేత హరీష్ రావు పిల్లకాకి అని, అసలు మనిషి కేసీఆర్‌ను అసెంబ్లీకి వచ్చి ప్రాజెక్టులపై చర్చ జరపాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ చేసిన పాపల చిట్టా అసెంబ్లీలో చెప్పా ఇప్పటి వరకు జరిగింది కేవలం ఇంటర్వెల్ మాత్రమే. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోగా కేసీఆర్ మొత్తం చిట్టా విప్పుతా 'కృష్ణా నది నీటిపై లక్షా 81వేల కోట్లు కేసీఆర్ ప్రాజెక్టుల

2లో..

## శాంతి ప్రయత్నాలను

# పాక్ విఫలం చేసింది

**- మేం శాంతిని మాత్రమే కోరుకున్నాం**

**- పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ పాకిస్థాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని అన్నారు. 2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన

2లో..

# ముక్కు నేలకు రాస్తా

**- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్**

**- సీఎం మాట్లాడే బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా కూడా సరిపోదు**

**- రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని వెల్లడి**

**- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి

2లో..



## తెలంగాణలో భానుడి భగభగలు

**- హైదరాబాద్‌లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా భానుడు భగ్గుమంటున్నాడు. మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధిక

2లో..

# అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం

**- 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న ఏపీ సీఎం**

**- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రకటన**

**- ఉండవల్లిలోని తన నివాసంలో నివాళులు అర్పించిన చంద్రబాబు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్ర జాతి పిత, అమరజీవి పొట్టి శ్రీరాములు 58రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు స్వగ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన నివాసం ఉన్న ఇంటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి మ్యూజియంగా అభివృద్ధి చేస్తుందని చంద్రబాబు ప్రకటించారు. ఆయన దీక్షను గుర్తు చేసుకుంటూ పొట్టి శ్రీరాములు 120వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

**- మ్యూజియం ఏర్పాటు**

ఆమరణ దీక్షతో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడంటూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేశారు.ఆయన ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే రాజధానిలో పొట్టి శ్రీరాములు స్మారక పార్క్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరు జిల్లాలోని పొట్టి శ్రీరాములు

2లో..

## అమెరికాలో తుఫాన్ బీభత్సం

**- 34 మంది మృతి**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అగ్రరాజ్యం అమెరికాను టోర్నడోలు వణికిస్తున్నాయి. వివిధ రాష్ట్రాలలో పెనుగాలులు విధ్వంసం సృష్టించాయి. వంద కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. రోడ్లపై వెళుతున్న వాహనాలు బోల్తాపడ్డాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 34 మంది మృత్యువాత

2లో..

# జనసేన కాదు ఇది "మత సేన"

**- పవన్ పై వైఎస్ షర్మిల సెటైర్లు**

అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన పార్టీని "ఆంధ్ర మత సేన" పార్టీగా మార్చేసారు అంటూ పవన్ కళ్యాణ్ పై తొలిసారి విరుచుకుపడ్డారు ఏపీసీసీ ప్రెసిడెంట్ షర్మిల రెడ్డి. పవన్ కళ్యాణ్ ని బాహాటంగా ఇలా విమర్శించడం షర్మిలకి ఇదే మొదటి సారి కావడం విశేషం. పిఠాపురంలో జరిగిన " జయ కేతన" సభ తర్వాత పవన్ కళ్యాణ్ స్పీచ్ పై ఏపీ కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తూ వస్తోంది. ఇప్పటికే తులసి రెడ్డి " జనసేన రద్దు చేసి బిజెపిలో విలీనం చేయాలంటూ " విమర్శించారు. ఇప్పుడు ఏకంగా పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో వైయస్ షర్మిల జనసేన ను "మతసేన" గా వర్ణించారు.

**- చేగువేరా, గద్దర్ ఆశయాలకు పవన్ నీళ్లు వదిలేసారు : షర్మిల**

పవన్ కళ్యాణ్

2లో..



# ఇక సూపర్ ఫాస్ట్‌గా అమరావతి నిర్మాణం

**- చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ రాజధాని అమరావతికి ఇవాళ గుడ్ న్యూస్ అందింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి పనుల ప్రారంభానికి చేస్తున్న ప్రయత్నాలకు ఊతమిచ్చేలా ఇవాళ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా హడ్కో నుంచి 11 వేల కోట్ల రుణం అమరావతి రాజధానికి లభించబోతోంది. ఈ మేరకు ఏపీ రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ సీఆర్డీఏ హడ్కోతో కీలక ఒప్పందం చేసుకుంది. దీంతో త్వరలో ఈ నిధులు విడుదల కానున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణం కోసం నిధులు సేకరిస్తున్న ఏపీ ప్రభుత్వం..హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (హడ్కో)కు పంపిన ప్రతిపాదనల్ని తాజాగా జనవరిలో ఆమోదించారు. ఈ మేరకు జనవరి 22 న ముంబై లో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిధులు మంజూరుకు అంగీకారం తెలిపారు. ఈ మేరకు హడ్కో, సీఆర్డీయే ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2లో..

## పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ పేర్లను

# తొలగిస్తారా?

**- బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కరీంనగర్లో ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ "పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయిన వ్యక్తి. హరిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం

2లో..

## నేడు ఆమోదానికి కీలక బిల్లులు

**- అంతా సిద్ధం చేసిన ప్రభుత్వం**

2లో..



## యెమెన్‌లోని హూతీలపై అమెరికా భీకర దాడి

**- 31 మంది మృతి, 101 మందికి గాయాలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సర్కారు.. యెమెన్‌లోని హూతీలే లక్ష్యంగా భీకర దాడులు చేసింది. ముఖ్యంగా ఉత్తర యెమెన్‌లోని హూతీ స్థావరాలపై అమెరికా జరిపిన ఎయిర్ స్ట్రైక్స్‌లో మరణించిన వారి సంఖ్య 31కి పెరిగింది. అలాగే ఈ దాడుల్లో కనీసం 101 మంది గాయపడ్డారని అల్ జజీరా తన కథనంలో

2లో..

# ఏడో గ్యారంటీకి ఘోరీ

**- ఓయూలో ధర్నాల నిషేధం, నియంత పాలనకు నిదర్శనమన్న కేటీఆర్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేయటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీ కట్టిందని కేటీఆర్ విమర్శించారు. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అభివర్ణించారు. ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కును కాపాడాతామని అభయహస్తం మేనిఫెస్టోలోని మొదటి పేజీ, మొదటి లైన్‌లోనే ఇచ్చిన హామీ ఏమైందో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదని అల్టిమేటం జారీచేయడం ఇందిరమ్మ రాజ్యంలోని ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తోందని

2లో..



## ధనిక రాష్ట్రమైన తెలంగాణను
# కేసీఆర్ దివాలా తీయించారు

నిర్మాణం కోసం వాడారు. లక్ష కోట్లు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయింది. రిపేర్లు చేయాలంటే ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఖర్చు అవుతుంది. అది కాళేశ్వరం కాదు, కూలేశ్వరం ప్రాజెక్టు. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారని పెద్ద మాటలు చెబుతున్న హరీష్ రావు తాటిచెట్టంతా పెరిగాడు కానీ ఆయన మెదడులో ఆవకాయ అంత తెలివితేటలు లేవు. శ్రీరాం సాగర్, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు ఎవడు కట్టాడో చెప్పాలి' అన్నారు.

### ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో రూ.800 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనంతరం ప్రజా పాలన సభలో పాల్గొని ప్రసంగించారు. 'జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, దేవాదుల, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను కట్టించి, మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా. తెలంగాణ ప్రభుత్వం కోటి 56 లక్షల టన్నుల మెట్రిక్ టన్నుల వరి పండించాం. హరీష్ రావు (పిల్లకాకులు)లతో నాకేంటి. అసలైన ఆయన కేసీఆర్ నే చర్చకు రావాలని, ఆయననే రమ్మని ఛాలెంజ్ విసిరారు. శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, భీమా, నెట్టెంపాడు, రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ మీద మాట్లాడుతారా.. అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే మేం ఏం చేశామో తెలుస్తుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బ రుచిచూశారు. కేసీఆర్ ప్రభుత్వం నుంచి 58 లక్షల రూపాయల జీతం తీసుకున్నారు. అధికారం పోతే ప్రజల్లో ఉండడా, ప్రజల మధ్య తిరగడా. ఆయన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు వాడరు. జీతం ఇచ్చే యజమానిగా అడుగుతున్న.. జీతం తీసుకుని కేసీఆర్ పనికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. జీతం తీసుకుంటున్న కేసీఆర్ ఫాం హౌస్ లో నిద్రపోతే బీఆర్ఎస్ అధినేత అధికారం కోల్పోతే ప్రజల నుంచి దూరంగా ఉంటారా? మీరు లక్షల కోట్లు సంపాదించుకుని ఫాం హౌస్‌లు కట్టుకున్నారు.

### కేసీఆర్ ఫ్యామిలీకి లక్ష కోట్లు ఎలా వచ్చాయి.?

అధికారం వచ్చిన తరువాత కేసీఆర్ ఫ్యామిలీ లక్ష కోట్లు ఎలా సంపాదించారు, మీ ఆస్తులు పదేళ్లలో ఎలా పెరిగాయో ప్రజలకు చెప్పాలి. మీ సంపాదన టెక్నిక్ రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. మీరు ప్రజల మధ్యకు రాలేకపోతే వెయ్యి మంది చొప్పున ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు పంపిస్తాం. వారికి మీ సంపాదన టెక్నిక్ నేర్పించండి. కేసీఆర్ ప్రతినెలా 3.92 లక్షల జీతభత్యాలు తీసుకుంటున్నారు. తుఫానులో సర్వం కోల్పోయిన వారి కంటే కేసీఆర్ ఫ్యామిలీ ఎక్కువ బాధ పడుతోంది.

# శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసింది

పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు. తన మొదటి పదవీకాలంలో పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్‌పై గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల గురించి ప్రస్తావిస్తూ, అమెరికా అధ్యక్షుడి ధైర్యాన్ని, నిబద్ధతను మోదీ కొనియాడారు. డొనాల్డ్ ట్రంప్‌తో తనకు బలమైన అనుబంధం ఉందని ఆయన అన్నారు. 2002 గుజరాత్ అల్లర్ల గురించి మోదీ మాట్లాడుతూ గోద్రా ఘటనపై తప్పుడు కథనాలు ప్రచారం చేశారని అన్నారు. 2002కు ముందు గుజరాత్‌లో 250కి పైగా అల్లర్లు జరిగాయని, మతపరమైన హింస తరచుగా జరిగేదని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రపంచం కూడా ఉగ్రవాద కార్యకలాపాలు, హింస పెరుగుదలను చూసిందని ఆయన అన్నారు. 2002 నుండి గుజరాత్ రాష్ట్రంలో ఒక్క అల్లరు కూడా జరగలేదని ప్రధాని నొక్కి చెప్పారు. తన ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని, "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే సూత్రాన్ని అనుసరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం

స్వగ్రామంలోని ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తీసుకు రావాలని కోరారు. వచ్చే ఏడాది మార్చి 16 వరకు.. అంటే ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.

### - ఆయనను స్మరించుకోవాలి

కర్నూలుతో ప్రారంభమైన తెలుగు రాష్ట్రం పెద్ద మనుషుల ఒప్పందంతో కలిశాయని చంద్రబాబు తెలిపారు. ఆ తర్వాత హైదరాబాద్‌ను రాజధానిగా మార్చగా.. 11ఏళ్ల క్రితం జూన్ 2న మళ్లీ ఏపీ విభజన జరిగిందని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీ ఏర్పాటుకు చాలా తేదీలు వచ్చినా.. డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం చేసిన రోజు కాబట్టి ఆరోజున పొట్టి శ్రీరాములను మనం స్మరించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి తరానికి తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జనం కోసం, తెలుగు జాతి కోసం జీవించిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని సీఎం ఉద్ఘాటించారు.

### నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరు..

నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు పేరు కూడా తామే పెట్టామన్నారు.పొట్టి శ్రీరాములు త్యాగానికి స్ఫూర్తిగా రాజధాని అమరావతిలో 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఏడాది లోపు పార్కు కూడా నిర్మించి ప్రారంభిస్తామన్నారు. ఎంతోమంది పుట్టినా కొందరే చరిత్రలో మిగిలిపోతారు. తెలుగు వాళ్ల చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు. ఆయన కృషి వల్ల భాషా ప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిందన్నారు. తెలుగు భాష మాట్లాడేవారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసుకున్నారు.అందుకే ఈరోజు నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు ఏడాది పాటు నిర్వహించిన మార్చికి ముగింపు సభ పెడతామని చంద్రబాబు వెల్లడించారు.

## తెలంగాణలో
# భానుడి భగభగలు

ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. కాగా వచ్చే పది రోజుల్లో తెలంగాణలో కాస్త భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడబోతున్నట్టు తెలంగాణ వాతావరణ నిపుణలు చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే.. తెలంగాణ వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చారు. మార్చి 19 వరకు వేడిగాలులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అయితే మార్చి 20 నుంచి 24 తేదీల్లో మాత్రం రాష్ట్రంలో అకాల వర్షాలు కురిస్తాయని హెచ్చరించారు. అవి కూడా బలమైన ఉరుములతో కూడిన అకాల వర్షాలు కురుస్తాయని స్పష్టం చేశారు.

# జనసేన కాదు ఇది "మత సేన"

మారిపోయారని చేగువేరా, గద్దర్ ఆశయాలకు నీళ్లు వదిలేసి మోడీ అమిత్షాల ఆశలను ఆదర్శంగా తీసుకుంటున్నారని అన్నారు షర్మిల రెడ్డి. ఆ మేరకు ఆమె ఒక ప్రకటన రిలీజ్ చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన ఎక్కించుకున్న పవన్ కళ్యాణ్ సర్వమత సమైక్యతతో వర్ధిల్లే ఆంధ్ర రాష్ట్రాన్ని "విభజించు పాలించు " సూత్రంతో మత విద్వేషాలకు నిలయంగా మారుస్తున్నారన్నారని అన్నారామె. జనసేన స్వాతంత్ర సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పుకునే పవన్ కళ్యాణ్ ఇప్పుడు బిజెపి భావజాలంతో ఒక మత ప్రయోజనాలకే పెద్దపీట వేసేలా మారిపోవడం దురదృష్టం అన్నారు. 11 ఏళ్ళు పోరాడి ఉప ముఖ్యమంత్రి పదవి దాకా ఎదిగిన పవన్ కళ్యాణ్ వెంటనే బిజెపి మైకం నుంచి బయటపడాలని సూచించారు షర్మిల.

వైయస్ షర్మిల ఎక్కడ అనే ప్రచారం ఈమధ్య జోరుగా సాగుతోంది. చాలాకాలంగా ఆమె మీడియా ముందుకు వచ్చింది లేదు. విదేశాల్లో ఉన్న కుమార్తె దగ్గరకు వెళ్లారని ఆమె సన్నిహితులు చెబుతుంటే హైదరాబాదులోనే ఉన్నారని ఏపీ కాంగ్రెస్ నేతలు చెప్పుకొస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు రోజుకోరకంగా మారిపోతున్న తరుణంలో వైయస్ షర్మిల ఎక్కడ అంటూ ఆమె ప్రత్యర్థులు సోషల్ మీడియా వేదిక గా ప్రశ్నిస్తున్నారు.

# ముక్కు నేలకు రాస్తా

రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా మొత్తం సరిపోదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు.రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు.రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్ తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు.రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు చేయడం కోసం, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఆయన వెంటపడతామని అన్నారు. ముక్కు పిండి మరీ మహాలక్ష్మి కింద రూ.2500 ఇప్పించడం కోసం, రైతు రుణమాఫీ పూర్తయ్యే వరకు, రైతులకు రూ.15 వేల రైతు బంధు డబ్బులు పడే వరకు రేవంత్ రెడ్డిని వెంబడిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ, సీనియర్లపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, రూ.50 కోట్లకు పీసీసీ పదవి కొనుక్కున్నారని కొందరు చెప్పారని హరీశ్ రావు ఆరోపించారు.

# నేడు ఆమోదానికి కీలక బిల్లులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం నేడు ముఖ్యమైన బిల్లులు ప్రవేశపెట్టబోతోంది. ఈ బిల్లుల్లో ప్రధానంగా బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ బిల్లుల ద్వారా బీసీ వర్గానికి సంబంధించి విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ బిల్లులను అసెంబ్లీ సమావేశాల్లో చర్చించేందుకు సోమవారం ప్రవేశపెట్టేలా నిర్ణయించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడమే కాకుండా తిరుమల తరహాలో యాదాద్రి బోర్డు ఏర్పాటుకు, తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టే బిల్లుకు కూడా అసెంబ్లీ ఆమోదం తీసుకోవాలని ప్రభుత్వం సిద్ధమైంది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రిజర్వేషన్లను కల్పించే ప్రతిపాదనను తమ మేనిఫెస్టోలో ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బీసీ జనాభా 56 శాతంగా ఉన్నట్లు గుర్తించారు. వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో బీసీ విద్యార్థులు, ఉద్యోగుల సహాయానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవ్వగానే సభలో ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ఈ ప్రశ్నోత్తరాల్లో మెస్ డైట్ ఛార్జీల పెంపు, జాతీయ రహదారుల సమీపంలో ట్రామా కేర్ కేంద్రాలు ఏర్పాటు చేయడం విదేశీ ఉపకార వేతనాల చెల్లింపులో జాప్యం, కామారెడ్డి జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధి, దేవాలయ పర్యాటకం పర్యావరణ పర్యాటకాలకు ప్రోత్సాహం శంకరపట్నం మండలంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం ప్రభుత్వ వెబ్ సైట్లలో జీవోలు, సర్క్యులర్లు, హెచ్ఎండీఏ భూముల తాకట్టు, మహబూబాబాద్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు కోసం నిధులు, టీ ప్రైడ్ కింద రాయితీలు ఇలా పలు అంశాలపై సభలో సభ్యులు ప్రశ్నలు అడగనున్నారు.

అదే విధంగా శాసనమండలిలో ప్రభుత్వ పథకాల అమలు, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు, రంగారెడ్డి జిల్లాలో ఫార్మా సిటీ కోసం భూసేకరణ, రాష్ట్రంలో విత్తనోత్పత్తి, వరి ధాన్యానికి బోనస్, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, వరి ధాన్యం సేకరణ, తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటి సరఫరా వంటి అంశాలపై కూడా మండలి సభ్యులు ప్రశ్నలు అడగనున్నారు. ఈ ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ప్రభుత్వ కార్యాచరణపై ఆధారపడి ఉంటాయి. బీసీ రిజర్వేషన్ బిల్లుతో పాటు ఇతర పథకాల అమలు, భూసేకరణ, పర్యాటక అభివృద్ధి వంటి అంశాలకు సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది.

# అమెరికాలో తుఫాన్ బీభత్సం

పద్దారని అధికారులు తెలిపారు. కెనడా నుంచి టెక్సస్ వైపు గంటకు 130 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. టోర్నడోల ధాటికి మిస్సోరీలో 12 మంది, ఆర్కన్సాస్‌లో ముగ్గురు, కాన్సాస్‌లో 8 మంది, మిస్సిస్సిప్పీలో ఆరుగురు, టెక్సస్‌లో నలుగురు మరణించారు.

ఆర్కన్సాస్‌లో 29 మందికి పైగా గాయపడ్డారు. కార్చిచ్చులు చెలరేగడంతో ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సస్, కాన్సస్‌లలో ఆయా ప్రాంతాల నుంచి జనాలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని పలు ప్రాంతాలకు మంచు తుఫాన్ ముప్పు ఉందని అధికారులు హెచ్చరించారు.

# ఏడో గ్యారంటీకి ఘోరీ

కేటీఆర్ తెలిపారు. విద్యార్థులు తినే భోజనంలో ఇటీవల పురుగులే కాకుండా ఏకంగా బ్లేడ్లు కూడా దర్శనమిచ్చిన సంఘటన సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. అలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాల్సింది పోయి విద్యార్థులను అణచివేయాలని చూడటం అన్యాయమని కేటీఆర్ తెలిపారు.

నిర్బంధ పాలనతో విశ్వవిద్యాలయం విద్యార్థుల గొంతునొక్కే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఓయూ విద్యార్థుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఇప్పటికైనా మార్చుకోకపోతే నియంత పాలనకు గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. మరోవైపు సింగరేణిలో అత్యంత కీలక పోస్టులను ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించడంపై కూడా కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చెప్పిందే నిజమవుతున్నదని కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందన్నారు కేటీఆర్. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేసి ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని చెప్పుకొచ్చారు. దేశంలోనే వందేండ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలే అన్నారు కేటీఆర్. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ప్రైవేటైజేషనేనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఇక సూపర్ ఫాస్ట్‌గా
# అమరావతి నిర్మాణం

సమక్షంలో హడ్కో –సీఆర్డీయే మధ్య ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, హడ్కో సిఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠ, మునిసిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం మేరకు రాజధాని నిర్మాణాలకు హడ్కో రూ.11 వేల కోట్లు రుణంగా అందించనుంది.

దీంతో రాజధాని ప్రాజెక్టులకు నిధుల కొరత తీరబోతోంది. హడ్కో రుణాన్ని ప్రభుత్వం భవిష్యత్తులో వాయిదాల రూపంలో తీర్చాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆసియా అభివృద్ధి బ్యాంకు, ప్రపంచ బ్యాంక్ కలిపి రూ.15 వేల కోట్ల మేర రుణాలిచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పుడు హడ్కో నిధుల రాకతో అమరావతి పనులు వేగం పుంజుకోనున్నాయి.

ఈ మేరకు ప్రభుత్వం వేగంగా అడుగులేస్తోంది. ఇప్పటికే రాజధానిలో గతంలో భూములు కేటాయించిన సంస్థలకు వాటిని తిరిగి కేటాయించడం, లేదా ముందుకు రాని సంస్థలకు భూముల్ని రద్దు చేయడం వంటి చర్యలు తీసుకున్నారు. త్వరలో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేసి అమరావతి పనులు ప్రారంభించబోతున్నారు.

## పొట్టి శ్రీరాములు,
# ఎన్టీఆర్ పేర్లను తొలగిస్తారా?

చేయించిన వాడు. పొట్టి శ్రీరాములు లాంటోళ్లు పది మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేటోడినని అన్నారంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవాలి. అట్లాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరామలు పేరు తొలగించారు. మరి ఆ మూలాలు ఉన్నాయని ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేర్ల మీద అనేకం ఉన్నాయి. వారి పేర్లను కూడా తీసేస్తారా అని సీఎం రేవంత్ కు సవాల్ విసిరారు.బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి ఈరోజు.మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రాను వేరు చేయాలని మాత్రమే కోరిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. అంతే తప్ప తెలంగాణకు వ్యతిరేకం కాదే.. అలాంటి వ్యక్తిని అవమానించడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. ఆర్యవైశ్య సమాజమంతా ప్రస్తుతం ఆగ్రహంతో ఉంది. హిందూ సమాజమంతా మరోసారి ఆలోచించాలి. ఈ దేశం కోసం పోరాటాలు చేసిన వారి త్యాగాలను స్మరించుకోవడం వారి విగ్రహాలు పెట్టి గౌరవించుకోవడం మన సంస్కారమన్నారు. సిరిసిల్ల కార్యకర్తలు పోరాట యోధులు. బీఆర్ఎస్ పాలనలో యువరాజు సిరిసిల్లకు వస్తుంటే అడుగడుగునా అడ్డుకుని ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. ఆ భయానికే యువరాజు తాను వచ్చే ముందు బీజేపీ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ లు చేసే వారన్నారు బండి సంజయ్. రానున్నవి కార్యకర్తల ఎన్నికలే. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మాదే అన్నారు. కాంగ్రెస్ తెలంగాణను శ్రీలంకలా మారుస్తోంది. రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన కొనసాగుతోంది. 15 నెలల్లోనే లక్షన్నర కోట్ల అప్పు చేసి ప్రజలపై భారం మోపింది. రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు భారం మోపబోతున్నారు. జీతాలివ్వడానికి, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు పైసల్లేవంటున్నారు. కానీ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని తబ్లిగీ జమాతే వంటి సమావేశాలు నిర్వహిస్తున్నారు. 6 గ్యారంటీలను నెరవేరిస్తే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ పైసలన్నీ ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని బండి సంజయ్ సూచించారు. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు రూ.2500 ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అట్లాకాకుండా అవినీతి, అరాచక పాలన చేస్తూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బ్రాండ్ ఇమేజ్ పేరుతో లేనిపోని కార్యక్రమాలు నిర్వహిస్తే ఏ విధంగా ఇమేజ్ పెరుగుతుందని బండి సంజయ్ ప్రశ్నించారు.

# యెమెన్‌లోని హూతీలపై అమెరికా భీకర దాడి

పేర్కొంది. యెమెన్ అంతటా అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య, క్షతగాత్రుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. యెమెన్ రాజధాని సనా, హూతీల బలమైన కోట అయిన ఉత్తర ప్రావిన్స్ సాదా, అలాగే హూతీ నియంత్రణలో ఉన్న ఇతర యెమెన్ ప్రావిన్సులతో సహా యెమెన్‌లోని ఇతర ప్రాంతాల్లో ఈ ప్రాణ నష్టం సంభవించినట్లు అల్ జజీరా తన కథనంలో నివేదించిందింది. యెమెన్‌పై అమెరికా ఎయిర్ స్ట్రైక్స్ శనివారం సాయంత్రం ప్రారంభం అయ్యాయి. సైనిక దాడులు క్రమంగా ఉత్తర సనాలోని అల్–జరాఫ్ నివాస ప్రాంతాన్ని తాకాయి. ఆ తర్వాత తూర్పు సనాలోని షోయాబ్ నివాస ప్రాంతంపై అనేక బాంబు దాడులు జరిగాయి. ఈ విషయాన్ని హౌతీల ఆధీనంలోని అల్–మసిరా టీవీ నివేదించింది.స్థానికుల ప్రకారం సన్నాలో జరిగిన దాడులు అల్–జరాఫ్ పరిసరాల్లోని హూతీ నియంత్రణలో ఉన్న రాష్ట్ర టెలివిజన్ స్టేషన్ సమీపంలోని మందుగుండు సామాగ్రి, రాకెట్ డిపోలే లక్ష్యంగా సాగాయి. వైమానిక దాడుల తర్వాత పొరుగు ప్రాంతం నుంచి తెల్లటి పొగ పైకి లేచినట్లు స్థానికులు తెలిపారు. అలాగే వరుస బాంబు పేలుళ్లు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు జనవరిలో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత హూతీ ఉగ్ర సంస్థను విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించిన విషయం తెలిసిందే. హూతీ స్థావరాలపై అమెరికా సైన్యం చేపడుతున్న మొదటి సైనిక చర్య ఇదే.అమెరికా నౌకలు, విమానాలపై హూతీలు దాడులు చేయడాన్ని సహించేది లేదని అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఇక అగ్రరాజ్య దాడులను హూతీ పొలిటికల్ బ్యూరో యుద్ధ నేరంగా అభివర్ణించింది. యెమెన్ దళాలు ప్రతిస్పందించేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది. హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీల సమయం ఆసన్నమైందని, దాడులు వెంటనే ఆపేయాలని, లేకపోతే ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని తన ట్రూత్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణిజ్య, యుద్ధ నౌకలు స్వేచ్ఛగా వెళ్లకుండా ఏ ఉగ్ర శక్తీ ఆపలేదని అన్నారు. హూతీలకు మద్దతు ఇవ్వడాన్ని నిలిపివేయాలని ఇరాన్‌ను ట్రంప్ హెచ్చరించారు. వారి చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## అటవి అధికారులకో న్యాయం..
# రైతులకు మరో న్యాయమా..?

మహమ్మాదాబాద్ మార్చి 16 : అటవీ అధికారులకు ఒక న్యాయం రైతులకు మరో న్యాయమా అని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు రాములు, నర్సిములు అన్నారు. ఇవాళ మధ్యాహ్నం జూలపల్లి అడవి నాశనం చేసిన అంశం గురించి సీపీఎం జిల్లా బృందం అడవిని సందర్శించి పరిశీలించారు . ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడవల్సిన అధికారులే అడవిని అమ్ముకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సొంత లాభంకోసం అడవిని ఆనవాళ్లు లేకుండా పెట్రోల్ పోసి అంటబెట్టడం దుర్మార్గం అన్నారు. ఇదే అడవిలో మేకల కాపరి మేకలు చెట్లు మేసినవి అని మేకలను పట్టుకుపోయి దండగ (జరిమానా)లు వసూలు చేసే సెక్షన్ అధికారి అడివిని అమ్ముకుంటే పైఅధికారులు నేటికి స్పందించకపోవడం వెనకాల ఏదో పెద్ద కారణం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. సీపీఎం జిల్లాకార్యదర్శి ఏ. రాములు, సీపీఎం రాష్ట్ర నాయకులు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నర్సిములు, వై. లక్ష్మయ్య, సీపీఎం జూలపల్లి గ్రామ కార్యదర్శి బి.రాజు సీపీఎం నాయకులు జంబుల బాల్ రెడ్డి, జె. అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు
# ఎమ్మెల్యే మేఘా రెడ్డి పరామర్శ

పెద్దమందడి, : పెద్దమందడి మండలం చిల్కటోన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు జానకిరాములు భార్య పద్మ గత వారం రోజుల క్రితం గుండె నొప్పితో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి.. ఆ వెంటనే పద్మ మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇవాళ చిల్కటోన్ పల్లి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అల్వాల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయిన బాధితురాలిని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా గుండెపోటుతో మృతి చెందిన భీమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బాలచంద్రయ్య, డీలర్ శ్రీనివాసులు, శాఖ వెంకటయ్య, సీ వెంకటేష్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, బాబురెడ్డి రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో దారుణం..
# భార్యపై పెట్రోలు పోసి నిప్పటించిన భర్త

గోల్నాక, : అనుమానం పెనుభూతమైంది. అది మనస్సులో ఉంచుకొని కట్టుకున్న భార్యను పెట్రోలు పోసి నిప్పంటించి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ దారుణ ఘటన అంబర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్ పేట పటేల్ నగర్ బిలాల్ మజీదు బస్తీకి చెందిన నవీన్(32), రేఖ (28) భార్యాభర్తలు. వీరికి ఆరేండ్ల క్రితం వివాహం కాగా, కుమారుడు (5), కుమార్తె (3) ఇద్దరు సంతానం ఉన్నారు. నవీన్ స్థానికంగా స్క్రాప్ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తుంటాడు. కొన్నాళ్లపాటు సాఫీగా సాగిన వీరి కాపురంలో కలతలు చెలరేగాయి. గత కొన్ని నెలలుగా భార్యపై అనుమానంతో తరచూ తాగివచ్చి తరచూ కొడుతూ గొడవకు దిగే వాడు. ఇటీల పెద్దలు సర్దిచెప్పడంతో మళ్లీ కలిసి ఉంటున్నారు. అయినా భార్యపై అనుమానం పెంచుకొన్న నవీన్ తరచూ వేధించసాగాడు. గత సోమవారం రాత్రి ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో కోపోద్రిక్తుడైన నవీన్ తన బైక్‌లో ఉన్న పెట్రోల్ తెచ్చి భార్య రేఖపై పోసి నిప్పంటించాడు. ఒక్కసారిగా మంటలు, పొగ వ్యాపిం చడంతో మంటలను ఆర్పివేసి.. బాధితురాలు రేఖ తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడిందని స్థానిక దవాఖానకు తరలిస్తున్నామని నమ్మించే ప్రయత్నం చేశాడు. స్థానిక దవఖానాలో చికిత్స పొందుతున్న రేఖ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. బాధితురాలి తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులమ భర్త నవీన్ ను అరెస్ట్ చేసి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి

- జిల్లా ఎస్పీ : మహేష్ బీ గీతే
- రాజన్న ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించనున్న "శివ కళ్యాణం" సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆదివారం ఆలయం పోలీస్, ఆలయం, పరిసర ప్రాంతాలను అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు,కళ్యాణ మండపం, గోశాల,ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట ఆలయ ఈఓ వినోద్ ,వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్,ఆలయ ఈఈ రాజేష్, ఏఈ రామ్ కిషన్ రావు, ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ ఉన్నారు.

## ఆలయ అర్చకుని పార్థీవదేహానికి ఈఓ వినోద్ రెడ్డి నివాళులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధాన అర్చక హోదాలో విధులు నిర్వహిస్తున్న దుమాల నాగరాజు ఆదివారం గుండె పోటుతో శివైక్యం చెందగా రాజన్నాలయ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి స్వర్గీయ నాగరాజు పార్థీవదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట తదితర ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

## గ్రూప్ 2 ర్యాంకర్ రాచకట్ల గమన్

**గంగపుత్ర ను అభినందించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మనుమకొండకు చెందిన రాచకట్ల గమన్ గంగపుత్ర ఇటీవలే విడుదలైన గ్రూప్ 2 రాత పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 58వ ర్యాంకు బి సి ఏ జోన్ 3లో మొదటి ర్యాంక్ పొందిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర రాచకట్ల గమన్ గంగపుత్రను వారి స్వగృహములో కలిసి పుష్పగుచ్ఛము అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ రానున్న రోజులలో రాచకట్ల గమన్ గంగపుత్ర సివిల్స్ లక్ష్యముగా సాధన చేస్తూ ఐ ఏ స్ సాధించింది గంగపుత్ర యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలవాలని అభిలాషించారు.

## దళిత వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ పార్టీ

- ముక్కు నేలకు రాసి అసెంబ్లీ స్పీకర్ కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి
- అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన అహంకారపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- వేములవాడలో ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం





వేములవాడ, (ప్రశ్న న్యూస్) దళిత వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో అత్యున్నత పదవిలో ఉన్న దళిత బిడ్డ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి అహంకారపూరితంగా మాట్లాడిన వ్యాఖ్యలను యావత్ దళిత జాతి తీవ్రంగా ఖండిస్తుందని,అసెంబ్లీ సాక్షిగా ముక్కు నేలకు రాసి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.అసెంబ్లీలో స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వేములవాడ తిప్పాపూర్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయం

కలెక్టర్ శ్యాం ప్రసాద్



పార్వతీపురం (ప్రశ్న న్యూస్ )అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయుటకు ప్రధాన కారణం పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీజీకి ప్రియ శిష్యులని ఆయన పేర్కొన్నారు. సబర్మతి ఆశ్రమంలో పొట్టి శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు కలిగిన మహానుభావుడు శ్రీరాములు అని కొనియాడారు . తన కర్తవ్య దీక్షలను ఉత్సాహంగా నిర్వహిస్తూ ఆశ్రమంలో అందరి మన్ననలనూ, గాంధీ ఆదరాన్నీ చూరగొన్నాడు. అని సబర్మతి ఆశ్రమం లో రాసి ఉండటం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. కులమతాల పట్టింపులు లేనివారని అన్నారు. హరిజనుల ఆలయ ప్రవేశంకోసం నిరాహారదీక్ష బూని సాధించారని, మరోసారి నిరాహారదీక్ష చేసి, మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసారని తెలిపారు. శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం సాధించవచ్చునని గాంధీజీ అనేవారని ఆయన చెప్పారు. శ్రీరాములు స్ఫూర్తి అంకితభావం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో నడవటం అత్యవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె .హేమ లత, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్.కృష్ణ, హాస్టల్ సంక్షేమ అధికారులు ఎస్.సాంబయ్య, దుర్గా ప్రసాద్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు రాధాకృష్ణ, ఉప తాసిల్దార్ చంద్రమౌళి, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్) లావేరు మండలం , బుడు మూరు గ్రామం వద్ద జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి, క్షుణ్ణంగా పరిశీలించి,ప్రమాదానికి గల కారణాలు ఆరా తీశారు. శనివారం సాయంత్రం విశాఖపట్నం వైపు వెళ్తున్న కారు జాతీయ రహదారిపై అదుపు తప్పి ఎదురుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి,తర్వాత ఆగి ఉన్న లారీని ఢీకొట్టడం తో ప్రమాద ఘటన స్థలంలో ముగ్గురు మృతి చెందారు. హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. ఈ క్రమంలో ప్రమాద కారణాల పై జిల్లా ఎస్పీ ఆరా తీసి, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవలసిన చర్యల పై పోలీసు అధికారులకు తగు సూచనలు చేసి, సురక్షిత ప్రయాణం కొరకు వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో సురక్షితంగా , క్షేమంగా గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. వాహనాలు అతి వేగాన్ని నియంత్రించేందుకు రహదారి మార్గంలో ఇరు వైపులా ప్రమాద సూచిక, పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేసి, హైవే పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం తిరుగుతూ ఇరువైపుల పార్కింగ్ ప్రదేశాల మినహా వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలని, ముఖ్య కూడలిలో సీసీ కెమరాలను ఏర్పాటు చేసి,ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అధికారులు సూచించారు. జిల్లా ఎస్పీ తో పాటు ప్రమాద సంఘటన స్థల పరిశీలనలో జె.ఆర్.పురం సర్కిల్ సిఐ ఎం,అవతారం, లావేరు ఎస్సై పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 124వ జయంతి కి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి



శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్ )పోలీసు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎస్పీ మహేశ్వర రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధనలో ఆయన యొక్క పోరాట స్ఫూర్తిని కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేపట్టి, ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములన్నారు. మహాత్మ గాంధీ భోదించిన ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన ఘనత శ్రీరాములదన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మ గాంధీ వెంట నడిచి, సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని స్వాతంత్ర సమరయోధుడిగా కీర్తి గాంచిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు ఆని కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో అదనపు ఎస్పి కెవి రమణ, డిఎస్పీలు వివేకానంద్,శేషాద్రి రిజర్వ్ ఇనస్పెక్టర్ నర్సింగరావు,ఇతర పోలీసు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ యస్ వికేంద్రీకరణ

**సోమవారం నుండి ప్రజాఫిర్యాదుల స్వీకరణ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో అమలు: కలెక్టర్ నాగలక్ష్మి**



గుంటూరు (ప్రశ్న న్యూస్)ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ ను సోమవారం నుండి మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి




బనగానపల్లి ( ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేటి ఉదయం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడంతో పాటు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది.

## దళిత వాడల అభివృద్ధిని విస్మరించిన కూటమి ప్రభుత్వం: సిపిఎం

- చామకాలువ మద్దిలేరు వాగు,కుందూ నది రక్షణ గోడ ను పూర్తి చేయలని సిపిఎం డిమాండ్



నంద్యాల( ప్రశ్న న్యూస్ )పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర మూడవ రోజు పాదయాత్రలో బయటిపేట, తెలుగుపేట ప్రాంతాలలోని విధుల్లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ద్వారా తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, సీనియర్ నాయకులు ఏ రాజశేఖర్, తోట మద్దులు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు మాట్లాడుతూ పట్టణంలోని బయటి పేట, తెలుగు పేట ప్రాంతాలలో కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదని, పందులు కుక్కలు ఇతర చిన్న చిన్న ప్రాణులు చనిపోతున్న వాటిని కాలంలో పడేయడం వల్ల అక్కడే నిలిచి చాలా దుర్గంధం వెదజల్లుతున్నదని,వాటిపైన నిలబడిన దోమలు ఇళ్లలోకి చేరి రోగాలు వచ్చేలాగా ఉన్నాయని అధికారులు పట్టించుకోవడం లేదని, మద్దులేరు బాగా వెంట రక్షణ గోడను సగం వరకు నిర్మించి వదిలేయడం వలన వరద వచ్చిన సందర్భాలలో ఇల్లు పూర్తిగా నిండిపోతున్నాయని ఆ సమయంలో ప్రభుత్వం ఆదుకోవడంలో చాలా నిర్లక్ష్యంగా ఉన్న సందర్భాలు ఉన్నాయని, ప్రజా ప్రతినిధులు ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే మూడు నెలల క్రితం ఫాగింగ్ చేయడం జరిగిందని కానీ ఇంతవరకు ఒక్కసారి కూడా చేయలేదని విన్నవించారని అన్నారు.

అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని,ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200 వస్తే 500 రూపాయలు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు.

ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, ఎ రాజశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహ, కే మహమ్మద్ గౌస్, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, వీరితో పాటు సిపిఎం కార్యకర్తలు భాను,విజయలక్ష్మి, తిరుపాలమ్మ, ఆంజనేయులు, రానా, షఫీ,హరి, శ్రీనివాసులు, లతోపాటు మరో 30 మంది పాల్గొన్నారు.

# అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**



నంద్యాల (ప్రశ్న న్యూస్ )తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. నంద్యాల స్థానిక సంజీవనగర్ గేట్ నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. తెలుగు ప్రజలు ఆత్మ గౌరవంతో బతకాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించిన పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు అమరణదీక్ష చేస్తూ ప్రాణత్యాగం చేశారన్నారు. ఆయన ఆత్మ బలిదానంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. పొట్టి శ్రీరాములు హరిజనోద్ధరణకు కూడా ఎంతో కృషిచేశారన్నారు. ఆనాడు దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశకల్పించాలని పోరాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. అమరజీవి పోరాటం, ప్రాణార్పణం గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకుఠిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ కృషి చేద్దామని ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శం

**- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**



గుంటూరు (ప్రశ్న న్యూస్) పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా హిందూ కాలేజీ జంక్షన్ లోని ఆయన విగ్రహానికి నగర కమీషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు , ప్రజా ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ పోరాటపటిమకు, తెలుగువారి ఆత్మగౌరవానికి పొట్టి శ్రీరాములు చిహ్నంగా ఉంటారన్నారు. ఉక్కుసంకల్పంతో ప్రజల కోసం నిస్వార్ధంగా పోరాడితే సాధించలేనిది ఏమీ లేదని, ఆయన జీవితం తెలియజేస్తుందన్నారు. ప్రస్తుతం ఎక్కువమంది వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాల కోసమే వ్యవహరిస్తున్నారని, అటువంటి వారు తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జీవితం తెలుసుకొని ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యకమంలో డిప్యుటీ మేయర్ షేక్ సజీల, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర రావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో కలిసిన అప్పారావు



పార్వతీపురం, (ప్రశ్న న్యూస్) కొండగొర్రి చుక్కా అలియాస్ కోనేరు అప్పారావు ఎట్టకేలకు కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. మార్చి 11వ తేదీన కొండగొర్రి చుక్కా కుటుంబ ఆచూకీ లభ్యమైంది. చుక్క కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ను కలెక్టర్ కార్యాలయంలో మార్చి 11న కలిశారు. కొండగొర్రి చుక్క అప్పారావు కోరాపుట్ జిల్లా బంధుగాం బ్లాక్ పెద వల్లాడ పంచాయతీ చిన వల్లాడ గ్రామానికి చెందిన వ్యక్తి. చుక్కా తప్పిపోవడంతో భార్య విచారంతో మృతి చెందారు. ప్రస్తుతం చుక్క కుమార్తె దొంబుదొర సాయమ్మ, అల్లుడు దొంబుదొర చందు పార్వతీపురం మండలం డోకిశీల పంచాయతీ మునక్కాయ వలస గ్రామంలో నివసిస్తున్నారు. తన తండ్రినీ బాగా చూసుకుంటామని సాయమ్మ, ఆమె భర్త భరోసా ఇచ్చారు. అన్ని నిర్ధారణ చేసుకున్న అనంతరం తమిళనాడు శివగంగై జిల్లా కలెక్టర్ తో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ మాట్లాడి వెంటనే పార్వతీపురం నుండి ఉప తహసీల్దార్ కిరీటి, సహాయ కార్మిక అధికారి సి హెచ్ వెంకటేశ్వర రావు లను చుక్క కుమార్తె , అల్లుడు లతో సహా ప్రత్యేక వాహనంలో పంపించారు. అచ్చట అన్ని ప్రక్రియలు పూర్తి చేసుకుని ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా వారిని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత ఆహ్వానం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చుక్క ఆరోగ్యం, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చుక్క 20 ఏళ్ల క్రితం రైల్ లో ప్రయాణం చేస్తూ టీ త్రాగుటకు రైల్ ఆగిన స్టేషన్ లో దిగారు. ఇంతలో రైలు కదిలిపోవడం, అతను అక్కడ ఉండి పోవడం జరిగింది. 20 సంవత్సరాలుగా కుటుంబానికి దూరంగా ఉన్నారు. ఇంతలో తమిళనాడుకి చెందిన అన్నాదురై గొర్రెల కాపరిగా కట్టు బానిసగా చేశాడు. అచ్చట గొర్రెల కాపరిగా పనిచేస్తున్నట్లు తమిళనాడు కార్మిక శాఖ అధికారులు ఈ ఏడాది జనవరి 31న నిర్వహించిన తనిఖీల్లో గుర్తించారు. ఈ విషయం పలు సమాచార మాధ్యమాల్లోనూ ప్రచురితం అయ్యింది.

# జర్నలిస్ట్ కురెల్లి సంతోష్ గౌడ్ కు ఘన నివాళి



కాప్రా (ప్రశ్నన్యూస్ )ఇటీవల హఠాన్మరణం చెందిన సీనియర్ జర్నలిస్టు కురెల్లి సంతోష్ గౌడ్ పెద్దకర్మ ఆదివారం గాయత్రి నగర్ లోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, బంధు,మిత్రులు సంతోష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బైరి భాస్కర్ గౌడ్, రామచంద్ర గౌడ్, నవీన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నాగశేషు, టియుడబ్ల్యూ జె -ఐ జె యు రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విజయ్ కుమార్, సలహాదారుడు వి.జ్యోతిర్మయాచారి, జర్నలిస్టులు భిక్షపతి,రమేష్ యాదవ్, రాము, రమేష్ తదితులు పాల్గొన్నారు

# గంజాయి విక్రయాలు, రవాణ, వినియోగించినా నేరమే

**- ఎస్పీ వకుల్ జిందల్**

**- గంజాయి నేరాలతో ఆస్తులు సంపాదిస్తే అటాచ్ చేస్తాం**

విజయనగరం (ప్రశ్న న్యూస్ )గంజాయి విక్రయాలు చేపట్టినా, అక్రమ రవాణకు పాల్పడినా, వినియోగించినా తీవ్రమైన నేరంగా పరిగణించి, చట్ట పరిధిలో కఠిన చర్యలు చేపడుతున్నామని ఎస్పీ వకుల్ జిందల్, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఒకవైపు కఠినమైన చర్యలు చేపడుతూ, మరోవైపు విద్యార్థులు, యువత, ప్రజలను మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతలో మార్పు తీసుకొని వచ్చి, వారిని తిరిగి సన్మార్గంలో నడపాలనే ఉద్దేశ్యంతో, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, అవగాహన కల్పించి, చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల అలవాటుకు దూరం చేసి, తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు సంకల్పం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మరోవైపు గంజాయి విక్రయాలు, అక్రమ రవాణ, వినియోగాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. 2024సం.లో గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిపై 62 కేసులు నమోదు చేసి, 1656.990 కిలోల గంజాయి, 70 గ్రాముల నల్లమందు స్వాధీనం చేసుకొని, 218మందిని అరెస్టు చేసామన్నారు. అదే విధంగా 2025సం.లో ఇప్పటి వరకు 24కేసులు నమోదు చేసి, 265.626కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, 65 మందిని అరెస్టు చేసామన్నారు. గంజాయి అక్రమ రవాణకు గ్రూపులుగా ఏర్పడి, వ్యాపారాలు సాగిస్తున్న 54మందిని గుర్తించి, గంజాయి కేసుల్లో నిందితులుగా చేర్చామన్నారు. వారిలో 43మంది ఇతర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారన్నారు. గంజాయి కేసుల్లో లింకులను ఛేధిస్తున్నామని, అక్రమ రవాణకు బాధ్యులైన ప్రధాన నిందితులను అరెస్టు చేస్తున్నామన్నారు. గంజాయి వ్యాపారాలతో ఆస్తులు కూడబెట్టే వారిని గుర్తించి, వారి ఆస్తులను అటాచ్ చేస్తున్నామన్నారు. ఈ తరహా నేరాలకు తరుచూ పాల్పడే వారిపై హిస్టరీ షీట్లు తెరిచి, వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసామన్నారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు జిల్లాలో ఐదు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు



చేపట్టామన్నారు. అదే విధంగా ప్రతీ రోజూ పది ప్రాంతాల్లో డైనమిక్ వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, వారిపై పి.డి.యాక్టు ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని గంజాయి వ్యాపారాలకు పాల్పడే వారిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.

# నిత్యం వ్యాయామంతోనే మంచి ఆరోగ్యం సాధ్యం

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్)అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ తులసి వనం వద్ద అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమాన్ని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు.వారి ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుంది అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు హామీలు మహిళలను ఉద్దేశించినవే అన్నారు.ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ,కార్పొరేటర్ పూజిత గౌడ్ , నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,శివా చౌదరి, రమణ, సలీం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథస్వామి ఆలయకమిటీ ప్రమాణస్వీకార మహెూత్సవానికి హాజరైన

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



నందికొట్కూరు (ప్రశ్న న్యూస్ )రంగనాథస్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణస్వీకార మహెూత్సవం తర్తురు దేవాలయ ఆవరణలో జరిగింది ఈ ప్రమాణస్వీకార మహెూత్సవానికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు రంగనాథస్వామి దేవాలయ కమిటీ చెర్మెన్ గా మందడి నారాయణరెడ్డి, ప్రభావతమ్మ లక్ష్మీదేవి, వెంకటేశ్వర్లు, పరమేశయ్య, వెంకటసుబ్బమ్మ, సుబ్బన్న నూతన కమిటీగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పల్చని మహేశ్వర్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఏప్రిల్ 25న మంచు విష్ణు కథానాయకుడిగా నిర్మించిన కన్నప్ప చిత్రం విడుదల

**- కన్నప్ప జన్మించిన ఊటుకూరు దేవతామూర్తులను దర్శించిన మంచు విష్ణు**



రాజంపేట (ప్రశ్న న్యూస్) మంచు విష్ణు హీరోగా నటించిన కన్నప్ప చిత్రం ఫ్రీ రిలీజ్ ఏప్రిల్ 5న దుబాయ్ నందు నిర్వహించడం జరుగుతుంది. అని తెలిపారు. తదుపరి ఏప్రిల్ మూడవ వారంలో శ్రీకాళహస్తి పట్టణంలో కన్నప్ప చిత్రం ఈవెంట్ ను నిర్వహించిన అనంతరం ఏప్రిల్ 25వ తేదీన కన్నప్ప సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అన్ని భాషలలో విడుదల కాబోతుంది అని అన్నారు. అందులో భాగంగానే రాజంపేట మండలంలోని ఊటుకూరులో భక్త కన్నప్ప పుట్టిన ప్రాంతం నందు వెలసి ఉన్న శివాలయాన్ని మంచు విష్ణు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంచువిష్ణు మాట్లాడుతూ తిన్నడైన భక్త కన్నప్ప ఊటుకూరు ప్రాంతంలో జన్మించారన్నారు. అనంతరం శ్రీకాళహస్తి ప్రాంతానికి ఇచ్చేసిన కన్నప్ప శ్రీకాళహస్తీశ్వరా స్వామీ వారిని విశేషంగా పూజించి, బిల్వాపత్రాలతో మాంసాన్ని నిత్యం నైవేద్యంగా నివేదించి శివునికి ప్రథమ భక్తుడుగా పేరుగాంచిన తిన్నడు చివరిగా భక్త కన్నప్ప కొండ మీద వెలసినారు. కన్నప్ప స్వామికి మహా శివరాత్రి బ్రహ్మోత్సాల్లో తొలి పూజ అందుకొంటున్నారని విష్ణు తెలిపారు. ప్రసిద్ధిగాంచిన కన్నప్ప చిత్రం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ మంచు ఫ్యామిలీని, చిత్రం యూనిట్ సభ్యులకు శివపార్వతులు ప్రత్యేకించి కన్నప్ప స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని మంచు విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నప్ప చిత్ర కథ నాయకులు మంచు విష్ణు, రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జనసేనా నాయకులు సునీల్ చక్రవర్తి, చితంశెట్టి రాజా రాయల్, సూర బిందు రాయల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సుజల ప్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంటు ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**- వైసిపి నిర్లక్ష్య ధోరణితో ఐదేళ్లపాటు నిరుపయోగంగా మారిన రూ. 4 కోట్ల విలువైన తాగునీటి పథకం.**

**- వేసవిలో తాగునీటి కోసం ఏ ఒక్క గ్రామంలో కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదు**

**- కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు పూర్వవైభవం**




బనగానపల్లి (ప్రశ్న న్యూస్ )కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీలకు తిరిగి పూర్వవైభవం తీసుకురావడం జరిగిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి అన్నారు.బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్లలోని కస్తూరిబా పాఠశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంట్ పథకాన్ని మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా మూతపడిన ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంటుకు మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి రూ. 4 లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా వాటర్ ట్యాంకర్ తో కూడిన ట్రాక్టర్ ను నడపడం జరిగింది కొలిమిగుంట్లకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వైసిపి నిర్లక్ష్య ధోరణితో ఐదేళ్లపాటు నిరుపయోగంగా మారిన రూ. 4 కోట్ల విలువైన తాగునీటి పథకంఈ సందర్భంగా మంత్రి బీ.సీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి పథకం మదర్ ప్లాంట్ ను తిరిగి ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. 2018లో కొలిమిగుండ్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మినరల్ వాటర్ అందించడమే లక్ష్యంగా రూ. 3.79 కోట్లతో, నేను ఎమ్మెల్యేగా ఉండి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 2019 నాటికి ఈ పథకాన్ని పూర్తి చేసినప్పటికీ, ఎన్నికలకు రావడం ఈ పథకం మేము ప్రారంభించలేకపోయాం. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి, అసమర్థ ఎమ్మెల్యే కారణంగా రూ. 4 కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ పథకం ఐదేళ్లు పాటు నిరుపయోగంగా మారింది. దీంతో మళ్లీ తిరిగి ఈ పథకానికి ప్రాణం పోయడం జరిగింది. ఈ పథకం ద్వారా మండలంలోని 26 గ్రామాలకు 6 ట్రాక్టర్ల ద్వారా ట్యాంకర్లతో మంచినీటిని అందించడం జరుగుతుంది. మదర్ ప్లాంట్ ద్వారా ఆయా గ్రామాల్లో అవసరమైన మేరకు తాగునీటిని అందజేయనున్నమని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రం లో రానున్నది భాజపా ప్రభుత్వమే...!

**- భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు : జక్కుల తిరుపతి**

**-బండి సంజయ్ ఆత్మీయ సమ్మేళనానికి తరలి వెళ్లిన రూరల్ మండల బిజెపి శ్రేణులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి వేములవాడ రూరల్ మండలం నుంచి బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, వేములవాడ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి మెజారిటీ స్థానంలో బిజెపి గెలిచే విధంగా కష్టపడి పని చేయాలని, రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే వేములవాడను మొదటి స్థానంలో ఉంచడానికి ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ మల్లేశం, అధ్యక్షులు పరమేష్, వేములవాడ రూరల్ మండలంలోని బూత్ అధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'



చూడకండి' అంటూ పింక్‌కి బ్లాక్‌ని జోడించి బ్లాక్‌పింక్ అని తమ బ్యాండ్‌కి పేరు పెట్టుకున్నారు. బ్లాక్‌పింక్ అని కాకుండా, పింక్‌బ్లాక్ అంటే మళ్లీ అది బ్లాక్‌కి పింక్ అందాన్ని అంటు కట్టినట్లు. అందుకే బ్లాక్‌ని ముందుకు తీసుకున్నారు. తెలివైన అమ్మాయిలే.'లవ్‌సిక్ గర్ల్స్' ఐదో ట్రాక్. అమ్మాయిల్ని ప్రేమ సతాయింపులు ఎంత జబ్బున పడేస్తాయో చూడండి. 'ప్రేమ మనల్ని వలపన్ని కిటికీలు లేని గదిలో బంధించింది. ప్రతిసారీ బాధిస్తోంది. గుండెలు పగిలి ఏడ్చేలా చేస్తోంది. చివరికి ఏడుపు కూడా రానంతగా మొద్దుబారుతున్నాం..” అని పాడతారు. 'బెట్ యు వాన్నా', 'క్రేజీ ఓవర్ యు', 'లవ్ టు హేట్ మీ', 'యూ నెవర్ నో' మిగతా నాలుగు ట్రాక్స్.

మనసును తాకండి. అందమే అంతా కాదు. అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'. ఆశల్ని తుంచేయకండి. నవ్వుల్ని ఆర్పేయకండి. అమ్మాయిల్ని.. జబ్బున పడేయకండి. కొత్త కొరియన్ 'పాప్'! గర్ల్ బ్యాండ్ పాడుతోంది. ప్రపంచం ఇష్టంగా వింటోంది. “నీ కళ్ల ముందే కూలిపోతున్నా.. పాతాళంలోకి జారిపోతున్నా.. అయినా రెండు చేతులతో నా ఆశను పట్టుకుని పైకి ఎగబాకుతున్నా.”పాడుతున్నారు 'బ్లాక్‌పింక్' గర్ల్స్. “నన్ను చూడు, నీకు ఏమనిపిస్తోంది?” అని.. కొనసాగింపుగా అడుగుతున్నారు జెన్నీ, జిసూ, లిసా, రోజ్. ఎవరిని అడుగుతున్నారు! ఆడపిల్లకు ఆశలు కల్పించి పారిపోయే మగధీరుడొకడు ఉంటాడు కదా, అతడిని.కొరియన్ గర్ల్ పాప్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' కొత్త ఆల్బమ్ 'ది అల్బమ్' లోని ఎనిమిది పాటల్లో ఒకటైన 'హౌ యు లైక్ దట్' లోని కూలిన ఆశల గీతమిది. అక్టోబర్ 2న ఈ నలుగురమ్మాయిల బ్యాండ్ విడుదల చేసిన 'ది ఆల్బమ్' అక్టోబర్ 26 నాటికి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల 20 వేల కాపీలకు పైగా అమ్ముడై చరిత్ర సృష్టించింది. దక్షిణ కొరియా అంటే ఇంతవరకు ఆ ఏడుగురు అబ్బాయిల బి.టి.ఎస్. బాయ్ బ్యాండ్ మాత్రమే. వారే పాప్ హీరోలు, వారే పాప్ కింగులు. ఇప్పుడీ గర్ల్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' ధాటికి ఆ ఏడుగురు 2013 నుంచీ నిర్మించుకుంటూ వస్తున్న 'పాప్' లోక దుర్భేద్య మహా సామ్రాజ్యం బీటలు వారబోతున్న దృశ్యం లీలగా ఆవిష్కృతం కాబోతున్నట్లే ఉంది. బ్లాక్‌పింక్ వరుసగా మూడో వారం 'బిల్‌బోర్డ్ 200' లిస్టులో తొలి పదిస్థానాలలో ఉంటూ వస్తోంది! ఆల్బమ్'లోని రెండో ట్రాక్ 'ది ఐస్ క్రీమ్'! 'దాహంగా ఉన్నట్లున్నావు.. కొంచెం దగ్గరకు రా..' అని కోన్‌ల లా మూతిని తెరిచి మూడు నిముషాల మూడు సెకన్లలో అబ్బాయిల్ని ఫ్రీజ్ చేసేసే బ్లాక్‌పింక్ గర్ల్స్.. మూడో



ట్రాక్ 'ప్రెట్టీ శావేజ్'లో 'బాయ్స్.. మేం వైలెంట్‌గానే ఉంటాం. తట్టుకోగలిగితే ఉండండి' అని కొంచెం రూడ్‌గానే చెబుతారు. 'రూడ్ కాదు, అందరికన్నా రూడ్' అని ఇప్పటికే, ఈ నాలుగేళ్లలో ఈ నలుగురు పిల్లలకు పేరొచ్చేసింది! 2016లో ప్రారంభించారు బ్లాక్‌పింక్ పాప్ బ్యాండ్‌ని. ఈ ఎనిమిది ట్రాక్‌లకు ముందు ఐదు సింగిల్స్ ఉన్నాయి. అసలు వాటితోనే వాళ్లేమిటో చూపించారు.ఆ ఎనర్జీని తట్టుకోవాలంటే మళ్లీ వాళ్ల దగ్గరికే వెళ్లాలి 'ది ఐస్ క్రీమ్' కోసం! మొత్తం 174 సౌత్ కొరియన్ గర్ల్ గ్రూప్స్ ఉన్నాయి. వాటిల్లో పది లక్షల ఆల్బమ్ కాపీలు అమ్ముడై రికార్డు నెలకొల్పిన తొలి బ్యాండ్ 'బ్లాక్‌పింక్'! ఏమిటి బ్లాక్‌పింక్ అంటే?! ఈ అమ్మాయిలు కల్పించిన అర్థం.. 'అందమే అంతా కాదు' అని! అమ్మాయిల్ని అందమైన పింక్ గులాబీతో పోలుస్తాం. 'అందాన్నే

'ఎక్కడికెళదామో చెప్పు, అన్నీ సర్దుకుని నేనే నీ దగ్గరకు వచ్చేస్తాను..' (బెట్ యు వాన్నా), 'నువ్వంటే నాకు పిచ్చి. నీ మనసులోనూ నేను ఉన్నానని తెలుసు. అయినా కానీ నువ్వు గీసుకున్న గీతను దాటి రానులే' (క్రేజీ ఓవర్ యు), 'నెగిటివ్ డేస్, నెగిటివ్ నైట్స్.బేబీ యు ఆర్ వేస్టింగ్ ఆల్ యువర్ టైమ్' (లవ్ టు హేట్ మీ), 'నేను ప్రకాశవంతంగా నవ్వుదామని ప్రయత్నించిన రోజు.. చీకటి మరింతగా గాఢమైన నన్ను మింగేయాలని చూస్తుంటుంది ఎందుకనో..' (యూ నెవర్ నో).. అని జెన్నీ, జిసూ, లిసా, రోజ్.. అమ్మాయిలు ఎంతగా ప్రేమిస్తారో, ఆ ప్రేమ వల్ల అంతగా హర్ట్ అవుతూ ఉంటారని 'ది అల్బమ్' ట్రాకులలో పాడతారు. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్' అని చెబుతారు. అందుకే 'బ్లాక్‌పింక్' ఇంతగా హిట్ అయినట్లుంది

# మొలకలు తింటే ఇమ్యునిటీ తొందరగా పెరుగుతుంది

## - కంటి చూపు సమస్యలకూ మంచిదే




రాత్రి నానబెట్టి తెల్లారాక మూట కట్టి ఉంచాలి. రెండో రోజు తెరిచి చూస్తే మొలకలు వస్తాయి. వీటినిద్దున్నే పెసలు, శెనగలు వంటి మొలకెత్తిన గింజలు తినడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. మొలకెత్తిన గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, ఫోలేట్, విటమిన్-సి, విటమిన్- కె సరిపడినన్ని ఉంటాయి. మన బాడీకి చాలా అవసరం అయిన యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్ ఉంటాయి.పొద్దున్నే తినడం వల్ల ఎక్కువ ఆకలి వేయదు. దీంతో మధ్యాహ్నం భోజనం తక్కువగా తింటాం. బరువు తగ్గాలనుకున్నవాళ్లకి ఈ మొలకల డైట్ బాగా ఉపయోగ పడుతుంది. డైజేషన్ సమస్యలున్నవాళ్లకిమొలకలు మెడిసిన్‌లా పనిచేస్తాయి. ఇందులో ఇనుము, క్యాల్షియం, జింక్ వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే ఒమెగా-3 ప్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. డయాబెటిస్ తో బాధపడుతున్న వాళ్లకి మంచి ఫుడ్. మొలకలు రెగ్యులర్ గా తినటం వల్ల మెదడుకు బ్లడ్ సర్క్యులేషన్ సరిగా ఉంటుంది. డిప్రెషన్ లో ఉన్న వాళ్లు మొలకలను రెగ్యులర్ ఫుడ్ మెనులో చేర్చుకుంటే మంచిది.మొలకల్లో ఇమ్యూనిటీ పవర్ ని పెంచే గుణాలున్నాయి, మొలకల్లోని విటమిన్ సి తెల్ల రక్తకణాలను యాక్టివ్ గా చేస్తుంది.విటమిన్ ఎ కంటిచూపును బాగుచేస్తుంది.కంటి సమస్యలకు మొలకలు తింటే దివ్య ఔషధంలా ఉపయోగపడుతుంది.పచ్చిగా తింటే గ్యాస్ ట్రబుల్ వస్తుందని.. తేన్పులు వస్తున్నాయనుకునే వారు మొలకలను ఉడకబెట్టుకుని కొద్ది కొద్దిగా తినడం బెటర్.ఒక్క మాటలో చెప్పాలంటే మటన్..చేపలు తిన్నంత బలం వస్తుంది.

# మీకు తగ్గ బైకేనా?

అందరికీ బండి అవసరమే! కానీ కొనేటప్పుడు కొన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కమ్యూటర్ బైక్‌తో లాంగ్‌టూర్‌కి వెళ్లాలంటే కుదురుతుందా? ఆఫ్‌రోడ్డు కోసమే తయారైన వాటిని తారురోడ్డుపై చక్కర్లు కొట్టిస్తే లాభమేంటి? అందుకే.. టూవీలర్ కొనేముందే ఇవి గమనించాలి.



**ఏ రకం?:** కమ్యూటర్లు, క్రూజర్లు, స్పోర్ట్ బైక్‌లు, టూరర్‌లు, స్ట్రీట్ బైక్‌లంటూ విపణిలో రకరకాలైనవి అందుబాటులో ఉన్నాయి. బండి కొనేముందే వాటి పనితీరు ఎలా ఉంటుందో తెలుసుకోవాలి. ఎవరికి ఏవి నప్పుతాయో సమాచారం సేకరించాలి.

**వాడుకునే సమయం:** కొందరు రోజులో ఎక్కువదూరం ప్రయాణిస్తారు. ఇంకొందరు వారానికోసారైనా బండి బయటికి తీయరు. ఇలాంటప్పుడు వాడే సమయానికి అనుగుణంగా ఎంపిక ఉండాలి. అత్యధిక దూరం ప్రయాణించేవారు ఎక్కువ మైలేజీ ఇచ్చే బండికి ఓటేయాలి. తక్కువ తిరిగేవారు మంచి ఫీచర్లు, సౌకర్యాలు చూడాలి. నిర్వహణ ఖర్చులూ లెక్కేయాలి.లి ఇంజిన్ ఏది?: 100సీసీ నుంచి 500సీసీ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. మంచి పికప్ కావాలంటే ఎక్కువ సీసీవి ఎంచుకోవాలి. మైలేజీ ముఖ్యం అనుకుంటే తక్కువ వాటితో వెళ్లిపోవచ్చు. **శరీరానికి తగ్గట్టు:** ఆరడుగుల ఆజానుబాహుడు వంద సీసీ కమ్యూటర్ బైక్ మీద కూర్చుంటే బాగుండదు. బక్కపల్చని కుర్రాడు భారీ టూవీలర్ నడిపితే నప్పదు. సౌకర్యవంతంగానూ ఉండవు. బండి కొనేటప్పుడు పర్సనాలిటీకి తగ్గవి ఎంచుకోవడం ముఖ్యం. **కొత్తదా, పాతదా?:** ద్విచక్రవాహనం కొనడం ఎవరికైనా మరపురాని విషయమే. కొత్తది కొనాలా? పాతది తీసుకోవాలా? అనేదే మొదటి సందేహం. బ్రాండ్ న్యూ అయితే రైడింగ్ సాఫీగా సాగిపోతుంది. చాలా ప్లస్‌పాయింట్లు ఉంటాయి. ధర కూడా ఎక్కువే. భరించగలిగే స్తోమత లేకపోతే మంచి కండిషన్‌లో ఉన్న పాతది ఎంపిక చేసుకోవాలి.లి సర్వీస్ సంగతి: కొన్ని బ్రాండ్లు స్టైలిష్‌గా ఉంటాయి. రైడింగ్ బాగుంటుంది. సర్వీసింగ్ సెంటర్లు తక్కువ. విడిభాగాలు మార్కెట్లో అంత తేలిగ్గా దొరకవు. వీటినీ పరిగణనలోకి తీసుకోవాలి.

# ఇవి తింటున్నారా? అయితే మీ లివర్ జాగ్రత్త!




'తినేది మీరు.. తాగేది మీరు'.. 'అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలు' ఇవి సామెతలు మాత్రమే కాదు.. అక్షర సత్యాలు. సరైన ఆహార నియమాలు పాటించకపోతే తర్వాత చాలా బాధ పడాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ఫలితంగా కాలేయం పనితీరు మందగిస్తుంది. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే దీనిని నియంత్రించవచ్చు.



**మద్యం :** ఫ్యాటీ లివర్, కాలేయ సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం మద్యం సేవించడం. ఎక్కువ మోతాదులో మద్యం తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీస్తుంది. మితంగా మద్యం సేవించడం మంచిదేనని కొందరు చెప్పినా, దానికి



దూరంగా ఉండటమే ఉత్తమం.

**తీపి పదార్థాలు :** చక్కెరతో తయారు చేసిన పిండి పదార్థాలను ఎక్కువగా తింటే ఊబకాయం వస్తుంది. అలాగే రక్తంలో చక్కెర శాతం ఎక్కువైతే శరీరం, కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. భయంకరమైన డయాబెటిస్ బారిన పడతారు. మీ తీపి కోరికలను పండ్ల రూపంలో ఆస్వాదించండి. చక్కెరతో



తయారు చేసే పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండండి.

**వేయించిన పదార్థాలు :** మసాలాలతో వేయించిన ఆహారంలో కొవ్వు, కేలరీలు అధికంగా ఉంటాయి.



వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. వీటికి ప్రత్యామ్నాయంగా కాల్చిన, ఉడకబెట్టిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

**ఉప్పు :** ఉప్పును ఎక్కువగా వినియోగిస్తే రక్తపోటు పెరగడంతో పాటు, కాలేయం పనితీరు దెబ్బతింటుంది. రోజుకు 1500 మిల్లీ గ్రాములకు



మించి ఉప్పు తీసుకోవడంతో వృద్ధులకు రక్తపోటు, కాలేయం, గుండె సంబంధిత సమస్యలు



ఉత్పన్నమవుతున్నాయి. మొదట్లో ఉప్పును తక్కువగా వాడటం ఇబ్బందికరంగా ఉన్నా.. తరువాత అలవాటైపోతుంది.

**పాలిష్ బియ్యం :** నాణ్యంగా కనపడటానికి చాలామంది వ్యాపారులు ముడి బియ్యాన్ని అనేక సార్లు పాలిష్ చేస్తారు. దీంతో బియ్యంపైన ఉండే ఫైబర్ పోతుంది. ఇటువంటి బియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదు. ఇది జీర్ణమైనప్పుడు రక్తంలో చక్కెర లవణాలు అమాంతం పెరిగిపోతాయి.

**సోడా, పళ్ల రసాలు :** సోడా, పళ్ల రసాలలో శుద్ధి



చేసిన చక్కెర, ఫ్రక్టోజ్ ఉండవు. ఇవి కాలేయ సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి. దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లను తీసుకోవడం మంచిది. అలాగే వంద శాతం పండ్లు, స్వచ్ఛమైన నీటితో తయారు చేసిన రసాలను తీసుకోవచ్చు. నిమ్మరసం ఆరోగ్యానికి మంచిది.

**ఫాస్ట్ ఫుడ్ :** వీటిని త్వరగా తయారు చేసుకోవచ్చు. మరింత రుచిగా కూడా ఉంటాయి. అయినప్పటికీ వీటి కారణంగా శరీరంలో కేలరీలు, కొవ్వు శాతం పెరిగిపోతుంది. గుండె, కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

# రాజ్మా రైస్



**కావాల్సిన పదార్థాలు :** రాజ్మా గింజలు : ఒక కప్పు, బియ్యం : మూడు కప్పులు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్ : ఒక్కో కప్పు చొప్పున, పచ్చి మిర్చి : ఆరు, జీలకర్ర : అర టీ స్పూన్,ఆవాలు : పావు టీ స్పూన్, తరిగిన కొత్తిమీర : అర కప్పు, కరివేపాకు : రెండు రెమ్మలు, నిమ్మరసం : ఒక టీ స్పూన్, నూనె : రెండు టేబుల్ స్పూన్లుపసుపు : చిటికెడు, అజినోమోటో : చిటికెడుఉప్పు : తగినంత తయారు చేసే విధానం: రాజ్మా గింజలను ఒకరోజు ముందుగానే నానబెట్టుకోవాలి. మరుసటి రోజు ఆ గింజలను శుభ్రంగా కడిగి కుక్కర్లో నీళు ,, కొద్దిగా ఉప్పు వేసి ఉడికించుకోవాలి. బియ్యాన్ని కూడా పావుగంట సేపు నానబెట్టుకొని, కొద్దిగా ఉప్పువేసి అన్నం వండుకోవాలి. బియ్యం ఉడుకుతుండగానే పావు టీస్పూన్ నూనె వేస్తే, అన్నం పొడిగా వస్తుంది. ఆ తర్వాత ఒక మందపాటి మూకుడు తీసుకొని, నూనెపోసి వేడి చేసుకోవాలి. అందులో తరిగిన మిర్చి, జీలకర్ర, ఆవాలు, పసుపు, కరివేపాకు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్, అజినోమోటో వేసుకొని కాసేపు వేయించాలి. ఆ తర్వాత ఉడకబెట్టిన రాజ్మా గింజలు, కాస్తంత ఉప్పువేసి బాగా కలపాలి. మూకుడుపై మూతపెట్టి, సన్నని మంటమీద నాలుగైదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. ఆ తర్వాత ఉడికించి పెట్టుకున్న అన్నం అందులో వేసి, బాగా కలుపుకోవాలి. చివరగా నిమ్మరసం, కొత్తిమీర వేసి మరోసారి కలుపుకొని దించేయాలి. అంతే, నోరూరించే రాజ్మా రైస్ రెడీ!

# పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలివే..!



హైదరాబాద్ : చిన్నారులకు సహజంగానే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకనే వారికి త్వరగా వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే మన ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలను వారికి రోజూ తినిపిస్తే చాలు.. దాంతో వారి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. మరి ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

**1. పెరుగు :** చిన్నారులకు నిత్యం పెరుగును కచ్చితంగా తినిపించాలి. దీంతో వారి శరీరంలో ఉండే చెడు బాక్టీరియా నశిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. పెరుగులో ఉండే కాల్షియం పిల్లల ఎముకలను దృఢంగా చేస్తుంది.

**2. నిమ్మజాతి పండ్లు :** నిమ్మజాతికి చెందిన నారింజ, బత్తాయి తదితర పండ్లను చిన్నారులకు ఇవ్వడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి శ్వాసకోశ వ్యాధులను రాకుండా చూస్తుంది.

**3. నట్స్ :** పిల్లలకు రోజూ జీడిపప్పు, బాదం, పిస్తాపప్పు తదితర నట్స్‌ను తినిపించడం వల్ల వాటిలో ఉండే పోషకాలు వారిలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పిల్లలు బలంగా తయారవుతారు. వారికి సంపూర్ణ పోషణ లభిస్తుంది. అనారోగ్యాలు రాకుండా ఉంటాయి.

**4. క్యారెట్లు :** పిల్లలకు విటమిన్ ఎ, జింక్ సమృద్ధిగా లభించాలంటే వారికి నిత్యం క్యారెట్లను తినిపించాలి. వీటితో కంటి చూపు మెరుగు పడుతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి.

# రెచ్చిపోయిన దొంగలు..

## – నటుడు విశ్వక్ సేన్ ఇంట్లో భారీ చోరీ.!



టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ ఇంట్లో ఆదివారం తెల్లవారు జామున భారీ దొంగతనం జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఫిలింనగర్ రోడ్డు నెంబర్ 8లోని విశ్వక్ నివాసంలో ఈ ఘటన చోటుచేసుకోగా.. విశ్వక్ సేన్ తండ్రి కరాటే రాజు ఈ చోరీ గురించి ఫిలింనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విశ్వక్ కుటుంబమంతా ఒకే ఇంట్లో నివాసముంటుండగా.. విశ్వక్ సేన్ సోదరి వన్మయి బెడ్ రూమ్ మూడో అంతస్తులో ఉంటుంది. ఆదివారం తెల్లవారుజామున తన గదిలో వస్తువులన్ని చిందరవందరగా పడి ఉండడం గమనించిన వన్మయి అనుమానం వచ్చి, అల్మారాలను తనిఖీ చేయగా అందులో ఉన్న బంగారం చోరీకి గురయినట్లు తెలిసింది. దీంతో వెంటనే ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పగా, కరాటే రాజు పోలీసులకు సమాచారం అందించారు. ఇక కరాటే రాజు నుంచి ఫిర్యాదును అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలను సేకరించారు. అలాగే ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చినట్టు కెమెరాల్లో రికార్డు అయింది. ఆ వ్యక్తి గేటు తెరిచి, నేరుగా మూడో అంతస్తుకు చేరుకుని, వెనుక ద్వారం గుండా వన్మయి బెడ్‌రూంలోకి ప్రవేశించినట్టు పోలీసులు గుర్తించారు. అక్కడ అల్మారాలో నుంచి బంగారు ఆభరణాలను దొంగిలించినట్టు తెలుస్తోంది. సీసీటీవీ ఫుటేజీ ప్రకారం, ఆ దొంగ కేవలం 20 నిమిషాల్లోనే చోరీ పూర్తి చేసి, అక్కడి నుంచి పరారైనట్టు పోలీసులు నిర్ధారించారు. చోరీలో రెండు డైమండ్ రింగులు సహా రూ.2.20 లక్షల విలువైన ఆభరణాలు మాయమైనట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఆధారంగా నిందితుడి కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టారు. అయితే, ఈ చోరీ వెనుక ఆసక్తికరమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గేటు నుంచి నేరుగా మూడో అంతస్తుకు వెళ్లి, కేవలం 20 నిమిషాల్లో చోరీ చేసి, సునాయాసంగా వెళ్లిపోవడం చూస్తుంటే, ఇది ఇంటి గురించి బాగా తెలిసిన వ్యక్తి పని కావచ్చని పోలీసులు భావిస్తున్నారు. దీంతో, అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రభాస్ అభిమానులకి శుభవార్త.. కల్కి2 గురించి క్రేజీ అప్‌డేట్





ప్రస్తుతం ప్రభాస్ లైనప్ చాలా పెద్దగానే ఉంది. ఆయన నటించాల్సిన సినిమాలలో కల్కి 2 కూడా ఉంది. 'కల్కి 2898 AD' సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడంతో ఇప్పుడు ఈ మూవీ సీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నారు నాగ్ అశ్విన్. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులలో ఆయన బిజీగా ఉండగా, 'కల్కి 2898 %ూౌ%' చిత్రానికి సీక్వెల్ షూటింగ్ మే మధ్యలో ప్రారంభించనున్నట్టు ఓ టాక్ నడుస్తుంది. రీసెంట్‌గా అమితాబ్ బచ్చన్ కూడా 'కౌన్ బనేగా కరోడ్‌పతి' పూర్తి చేసిన తర్వాత, కల్కి 2 షూటింగ్ లో పాల్గొంటానని తెలియజేశారు. అయితే ఈ క్రేజీ సీక్వెల్ షూటింగ్ మే నెలలో మొదలై జూన్ 15 వరకు ఒక షెడ్యూల్ జరుపుకోనుందని సమాచారం. 'కల్కి 2898 ఏడీ'లో కీలక పాత్ర పోషించిన దీపికా పదుకొణె.. పార్ట్ 2లోనూ కొన్ని సన్నివేశాల్లో అమ్మగా కనిపించి అలరించనుంది. ఇక ఆ మధ్య చిత్ర నిర్మాతలు స్వప్న- ప్రియాంక మాట్లాడుతూ.. 'కల్కి 2898 ఏడీ'తో పాటే సీక్వెల్‌కు సంబంధించిన కొంత షూట్‌ని పూర్తి చేశాం. పార్ట్2కి సంబంధించి 35 శాతం షూటింగ్ జరిగింది అని అన్నారు. అంటే మిగతా పార్ట్ ఈ ఏడాది పూర్తి చేసే అవకాశం ఉంది. కాగా కల్కి సినిమాలో సుమతి (దీపికా పదుకొనే) ని అపహరిస్తారు. దీంతో ఆమెను కాపాడటానికి అశ్వత్థామ భైరవ/కర్ణ (ప్రభాస్) బరిలోకి దిగుతారు. ఇప్పుడీ సీక్వెన్స్ ఎలా ఉంటుందో అని అందరిలో అనేక ఆలోచనలు వస్తున్నాయి. కమాండర్ యాస్కిన్ పాత్ర పోషించిన కమల్ హాసన్ సెకండ్ పార్ట్‌లో ప్రేక్షకులకి మరింత ఎంటర్‌టైన్ అందించడం ఖాయం అంటున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ 'అశ్వత్థామ' పాత్రను పోషించగా, సీక్వెల్ లోనూ ఆయన పాత్ర మరింత పవర్ ఫుల్ గా ఉండనుందని తెలుస్తోంది.

వైజయంతీ మూవీస్ బ్యానర్ పై తెరకెక్కిన కల్కి సినిమాలో దిశా పటానీ, రాజేంద్ర ప్రసాద్, శోభన, బ్రహ్మానందం, పశుపతి, అన్నా బెన్, కావ్యా రామ చంద్రన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ మూవీకి సంబంధించిన అఫీషియల్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.



# ఈ సినిమాకు నీతో పనిలేదు.. వెళ్లిపో

నయనతారని అభిమానులు 'లేడీ సూపర్‌స్టార్' అని ప్రేమతో పిలుచుకుంటూ ఉంటారు. నిజానికి శిఖరాగ్రాన ఉంటే కానీ 'సూపర్‌స్టార్' బిరుదు నటులకు రాదు. మరి ఆ బిరుదు నయన్‌ని వరించిందంటే.. తను అగ్రస్థానంలో ఉన్నట్టేకదా. దానికి తగ్గట్టే పారితోషికం విషయంలోనూ తోటి హీరోయిన్లకంటే ఎక్కువే డిమాండ్ చేస్తున్నారు నయనతార. ఇప్పుడిదంతా దేనికి? అంటే.. అంతటి స్టార్‌డమ్ ఉన్న నయనతార కెరీర్.. భయంకరమైన అవమానంతో మొదలయ్యిందట.ఆ విషయాన్ని తానే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. 'హీరో పార్థీబన్ డైరెక్ట్ చేస్తున్న సినిమాతో నేను హీరోయిన్‌గా పరిచయం కావాల్సింది. ఆడిషన్ చేసి మరీ ఆయన నన్ను కథానాయికగా తీసుకున్నారు. అయితే.. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల టైమ్‌కి లొకేషన్‌లో ఉండలేకపోయాను. తొలిరోజే లేట్‌గా రావడంతో 'ఈ సినిమాకు నీతో పనిలేదు.. వెళ్లిపో..' అని ముఖంమీదే అనేశారు పార్థీబన్. అందరిముందూ ఆయన అలా అనడంతో మనసు చివుక్కుమంది. క్షమించమని ఆడిగే ధైర్యం కూడా చేయలేకపోయా. తల దించుకొని వెనక్కి వెళ్లిపోయా.' అంటూ గత చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు నయనతార. ఆ తర్వాత హరి దర్శకత్వంలో శరత్‌కుమార్ హీరోగా రూపొందిన 'అయ్యా' చిత్రం ద్వారా నయన్ తమిళతెరకు పరిచయం అయిన సంగతి తెలిసిందే.

# ప్రసాద్ పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తాడు



'పెళ్లికాని ప్రసాద్' సినిమా చూశాను. మనస్సాక్షితో ఒక ప్రేక్షకుడిగా చెబుతున్నా. ఈ పరీక్షలో వందశాతం నాకు నేను మార్కులు వేసుకున్నాను. ఈ నెల 21న సినిమా చూశాక మీరూ మంచి మార్కులు వేస్తారని నమ్ముతున్నా. నాతోపాటు మిగతా నటీనటులంతా ఈ సినిమాలో చేసిన హడావిడీ అంతా ఇంతా కాదు. పొట్ట చెక్కలయ్యేలా నవ్విస్తుందీ సినిమా.' అని నటుడు సప్తగిరి అన్నారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'పెళ్లికాని ప్రసాద్'. అభిలాష్‌రెడ్డి గోపిడి దర్శకుడు. కె.వై.భాను ప్రకాష్‌గౌడ్, సుక్కా వెంకటేశ్వర్‌గౌడ్, వైభవ్‌రెడ్డి ముత్యాల నిర్మాతలు. అగ్ర నిర్మాత దిల్‌రాజు నేతృత్వంలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ ఈ నెల 21న చిత్రాన్ని విడుదల చేస్తున్నది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సప్తగిరి మాట్లాడారు. 'ఇందులో మురళీగౌడ్‌గా మంచి కామెడీ చేస్తా. దర్శకుడి అభిరుచి, నిర్మాతల రాజీలేని తనం వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. దిల్‌రాజుగారు ఈ సినిమాను విడుదల చేస్తుండటంతో సినిమాకు మంచి బజ్ క్రియేటైంది.'అని ఆనందం వెలిబుచ్చారు సప్తగిరి. ఇంకా దర్శకుడు అభిలాష్‌రెడ్డి, నిర్మాత కేవై బాబు, కథానాయిక ప్రియాంకశర్మ, సీనియర్ నటి అన్నపూర్ణ, నటి ప్రమోదిని కూడా ఈ సమావేశంలో మాట్లాడారు.

# సమంత నిర్మాణంలో శుభం



అగ్ర కథానాయిక సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి ట్రలాలా పేరుతో ప్రొడక్షన్ హౌజ్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ బ్యానర్‌పై తెరకెక్కించిన తొలి చిత్రం 'శుభం'చిత్రీకరణ పూర్తి చేసుకుంది. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ చిత్రానికి 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రియ కొంథం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ ప్రధాన పాత్రల్ని పోషించారు. ఈ కథలో కావల్సినంత వినోదంతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని, అనూహ్య మలుపులతో ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. తమ సంస్థలో రూపొందించిన తొలి చిత్రం ప్రేక్షకాదరణ పొందుతుందనే నమ్మకం ఉందని సమంతా ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి కెమెరా: మృదుల్ సుజిత్ సేన్, రచన: వసంత్ మరిగంటి, దర్శకుడు: ప్రవీణ్ కండ్రేగుల.

# మైల్‌స్టోన్ మూవీకి రంగం సిద్ధమవుతుందా?



వంద సినిమాల్లో హీరోగా నటించడం సామాన్యమైన విషయం కాదు. గతంలో హీరోలు ఏడాదికి పదిపదిహేను సినిమాలు చేసే రోజుల్లో అది చెల్లుబాటైంది. ఇప్పుడున్న హీరోలకైతే అది తీరని కలే. ప్రస్తుతం లైమ్‌లైట్లో ఉన్న హీరోల్లో వంద సినిమాలు పూర్తి చేసిన హీరోలు చిరంజీవి, బాలకృష్ణ మాత్రమే. వారు కూడా తమ హయాంలో ఏడాదికి ఏడెనిమిది సినిమాలు చేశారు కాబట్టే అది సాధ్యమైంది. అయితే.. ఈ వరుసలో వందకు చేరువ కాగల హీరోలు ఇప్పటికీ ఇద్దరుముగ్గురున్నారు. వారిలో నాగార్జున ముందున్నారు. ఆయన ఇప్పటికే హీరోగా వందకు చేరువయ్యారు. ప్రస్తుతం కూలీ, కుబేర సినిమాలతో నాగ్ బిజీగా ఉన్నారు. వాటి తర్వాత మైల్‌స్టోన్ మూవీపై దృష్టి పెట్టనున్నారాయన.

తమిళంలో 'నితమ్ వరు వానమ్' అనే ప్రేమకథను తెరకెక్కించిన రా.కార్తీక్ అనే కుర్ర దర్శకుడు ఇటీవలే నాగార్జునకు ఓ కథ వినిపించాడట. పూర్తిస్థాయి కమర్షియల్ అంశాలతో ఉన్న ఆ కథ తన వందవ సినిమాకు కరెక్ట్ అని నాగ్ భావించినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ప్రస్తుతం బౌండ్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేసే పనిలో రా.కార్తీక్ ఉన్నాడట. అక్కినేని నాగార్జున వందవ సినిమా అంటే.. అభిమానులకు అది నిజంగా ప్రతిష్టాత్మకమైనది. పక్కాగా హిట్ అవ్వాల్సిందే. మరి రా.కార్తీక్ ఎలాంటి కథ రాశాడో, ఈ బరువైన బాధ్యతను ఎలా మోస్తాడో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# బ్యూటీ పార్లర్ ముసుగులో విచ్చలవిడిగా వ్యభిచారం

- బాడీ మసాజ్ లు ఆన్ కాల్లో హోమ్ సర్వీస్ లు
- అమాయకపు పేదరికం మహిళలే టార్గెట్
- బ్లాక్ మెయిల్ చేస్తూ దండిగా డబ్బు దండుకోవడంలో దిట్ట
- మాయలేడీపై అనేక ఫిర్యాదులు, కేసులు
- పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి రైడ్ చేయాలని కోరుతున్న పలువురు బాధితులు



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ లేడీ బ్యూటీ పార్లర్ నిర్వహకురాలు డబ్బుపై అత్యాశతో "ఏమీ లేని స్థితి నుండి కోట్లకు అధిపతి" అయ్యింది.బ్యూటీ పార్లర్ కు వచ్చే అమాయకపు,నిరుపేద, వితంతువులను ఆసరాగా చేసుకొని బడాబాబులు,రాజకీయ నాయకులకు పక్కలు ఎక్కించి,దండిగా డబ్బులు దండుకోవడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య గా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.సదరు మాయలేడీ ముందుగా తనకు తాను ఎరగా వేసుకొని వ్యభిచారం చేస్తూ సంపాదిస్తుండేదని కానీ వయసు పెరుగుతున్న క్రమంలో ఇక తనను పట్టించుకోరని,తన ఉనికి మాయమైతుందేమోనని గ్రహించి, పని పేరుతో మహిళలను మాయ మాటలతో వలలో వేసుకొని ఫోన్ కాల్లోనే డబ్బున్న వాళ్ళ చెంతకు బాడీ మసాజ్ కోసం బుక్ చేసి అందులోనే వ్యభిచారం చేయిస్తూ వాళ్లను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకోవడం,మహిళలను చెప్పిన వాళ్ల దగ్గరికి తీసుకువెళ్లాలని బ్లాక్ మెయిల్ చేస్తూ దందా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భర్త అదుపులో లేని ఈ బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు జల్సాలకు అడ్డూఅదుపు లేదని విచ్చలవిడి మద్యం, మారకద్రవ్యాలు,బాయ్ ఫ్రెండ్స్ తో జల్సాలు, గోవా,ఫారిన్ ట్రిప్పులు ఈమె జల్సాలకు స్థావరాలుగా మారాయని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. అక్కడి నుండి మారకద్రవ్యాలు ఇక్కడికి తీసుకొచ్చి అమ్మాయిలకు అలవాటు చేయడం,అమ్మకాలు సాగించడం,మైకంలో ఉన్న వారి చేత తప్పులు చేయించి, వీడియోలు తీయించి,బ్లాక్ మెయిల్ చేయడం ఈమె ప్రవృత్తిగా మారిందని ఈమెకు తోడుగా ఒకే గూటి పక్షులు ఒకేచోట కలుస్తామన్నట్లు ఈమె పార్లర్లోకి మరో కీచక లేడి ఎంట్రీ ఇచ్చినప్పటినుండి ఇంకా అడ్డూ అదుపు లేకుండా పోయిందని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఈ కీచక లేడి పై గతంలో అనేక ఫిర్యాదులు కేసులు ఉన్నాయి. అంతేకాకుండా ఈమె బాధితులు అనేకమంది డబ్బులు ఇచ్చి గుట్టు చప్పుడు కాకుండా ఉన్నారు. డబ్బులు ఇవ్వలేనివారు కటకటాలు లెక్కించారు. కొసమెరుపు ఏమిటంటే ఈమె నిత్య పెళ్లికూతురు సహజీవనం పేరుతో గడుపుతూ సమాజానికి ఎవరితోని ఉంటారు వారిని అన్నయ్య అని చెప్పడం ఈమెకు ఈ మీ కుటుంబ సభ్యులకు వెన్నతో పెట్టిన విద్య,ఇకనైనా పోలీసులు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైన పలు బ్యూటీ పార్లర్ల పై ప్రత్యేక దృష్టి సారించి,రైడ్ చేయాలని సదరు మహిళల చేతిలో వారి జీవితాలను నాశనం చేసుకున్న పలువురు బాధితులు కోరుతున్నారు.

# గోతులు తవ్వారు... నిర్లక్ష్యంగా వదిలేశారు

## ప్రజలకు, విద్యార్థులకు, హాస్పిటల్స్ వెళ్ళే వారికి ప్రాణ గండంగా మారింది







జగిత్యాల బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణం లో శ్రీరామ థియేటర్ దగ్గర రైతు బజార్ వద్ద నీటితో నిండిన పెద్ద గోతి తవ్వి వదిలేశారు.మార్కెట్ నుంచి వెళ్లే వాహన దారులకు ప్రమాదలు జరుగుతున్నాయి.మరి పెద్ద ప్రాణాష్టమైతే పరిస్థితి ఏంటి అంటున్నారు అటునుంచి వెళ్ళే ప్రజలు.

పాదచారులకు, వాహన దారులకు,శ్రీ రామ థియేటర్ లో సినిమాకి వెళ్ళే ప్రేక్షకులకి, మార్కెట్ కు వచ్చి వెళ్ళే వారికి, హాస్పిటల్స్ వెళ్ళే వారికి, ప్రభుత్వ మహిళా కళాశాల, ప్రభుత్వ పాఠశాల విద్యారులకు ప్రాణ గండంగా మారిందని ప్రజలు, విద్యార్థులు ఆరోపిస్తున్నారు.దీని వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి,నీటితో నిండిన పెద్ద గోతి వల్ల దోమల వ్యాప్తి జరుగుతోంది అంతేకాకుండా వాహనం ఏ మాత్రం అదుపుతప్పిన గోతిలో పడవల్సిందే. రోజూ రద్దీగా వుండే ఇలాంటి మార్కెట్ ప్రదేశంలో పెద్ద గోతి తవ్వి వదిలేయడాన్ని ప్రాణ గండంగా మారిందని, అధికారులు వెంటనే చొరవ చూపి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు, విద్యార్థులు, హాస్పిటల్స్ వెళ్ళే వారు కోరుతున్నారు.

### సమస్యను పరిష్కరిస్తాం: మున్సిపల్ కమిషనర్ చిరంజీవి

శ్రీరామ థియేటర్ దగ్గర రైతు బజార్ వద్ద నీటితో నిండిన పెద్ద గోతి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం, సంబంధిత ఇంజనీర్ కు కూడా తెలపడం జరిగిందని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ చిరంజీవి తెలిపారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి

- ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధ్వజం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మేనిఫెస్టోలో లేని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి అంశాలను ఎందుకు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశారో రికార్డులు ఉన్నాయని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ, వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ వంటి అంశాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలను విస్మరించి, ప్రశ్నలకు దాటవేస్తూ ఏకపాత్రాభినయం చేస్తున్నారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమాధానాలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తున్నారని, ఆయన ప్రసంగం నిస్సారంగా ఉందని తెలిపారు. శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే వాటి ఊసే లేదని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన విమర్శించారు. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని చెప్పడం సరికాదని, రుణామాఫీ పూర్తయిందని గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారని ఆయన ఆరోపించారు. నిర్మల్ జిల్లాలో రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే తాను ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

# అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు: సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్ )** పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సీఎం చంద్ర బాబు నివాళు లర్పించారు ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ,దూండి రాకేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడు తూ ఆంధ్రా జాతిపిత, అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడు గుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండీ రాకేశ్ ఆమరణ దీక్షతో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడంటూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేశారు. ఆయన ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజధానిలో పొట్టి శ్రీరాములు స్మారక పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పా రు. నెల్లూరు జిల్లాలోని ఆయన స్వగ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామంలో మ్యూజియం ఏర్పాటు, ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాము లు స్ఫూర్తితో పనిచేయాల ని, ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తేవాలని కోరారు.
వచ్చే ఏడాది మార్చి 16 వరకు అంటే ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను నిర్వహిం చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# కేసీఆర్ యూ టర్న్

## - బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చుతారా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ పేరును మార్చేందుకు పార్టీ అధినేత కేసీఆర్ సిద్ధమయినట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈ ప్రకటన చేయనున్నారని సమాచారం. వరంగల్ లో తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా ప్రకటించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 27వ తేదీన రజతోత్సవ వేడుకలు వరంగల్ వేదికగా జరగనున్నాయి. ఈ సభకు దాదాపు ఐదు నుంచి ఆరు లక్షల మంది కార్యకర్తలను సమీకరించాలని నిర్ణయించారు. ఈ సభలోనే బీఆర్ఎస్ నుంచి తిరిగి టీఆర్ఎస్ గా మారుతుందని ముఖ్య నేతలు చెబుతున్నారు.

ఈ మేరకు కేసీఆర్ ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో తన అభిప్రాయాన్ని కూడా వెల్లడించినట్లు తెలిసింది. నేతల డిమాండ్ కూడా అదే కావడంతో దీనికి ఇక తిరుగుండదని భావిస్తున్నారు.

### - ఇరవై ఐదో ఏట అడుగు

2001 ఏప్రిల్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడింది. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీ నాటికి ఇరవై ఐదో ఏట అడుగుపెడుతుంది.

ఈ ఇరవై ఐదేళ్ల కాలంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది. 2001 నుంచి 2014 వరకూ అనేక ఎన్నికల్లో వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకుని చట్ట సభల్లో చోటు దక్కించుకున్న నాటి టీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించినప్పటికీ రాజకీయ పోరాటంతోనే సాధ్యమని కేసీఆర్ బలంగా నమ్మారు. రాజకీయ పోరాటాలతో పాటు లాబీయింగ్ అవసరమని భావించి ఎప్పటికప్పుడు రాజీనామాలు చేస్తూ ఉప ఎన్నికల్లో తిరిగి విజయం సాధిస్తూ తెలంగాణ సెంటిమెంట్ ను ప్రజల్లో బలంగా నింపగలిగారు. అలా దాదాపు పదమూడేళ్ల పోరాటంలో కేసీఆర్ రక్తం చిందించకుండా రాష్ట్రాన్నిసాధించగలిగారు.

### - సెంటిమెంట్ ను కొనసాగిస్తారా

ఇదే సమయంలో తెలంగాణ జేఏసీని ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణను రూపొందించడమే కాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడంలో కూడా కేసీఆర్ సక్సెస్ అయ్యారు. తెలంగాణలో అందరి నోట ఏకైక నినాదం ప్రత్యేక రాష్ట్రం. ఈ నినాదాన్ని అందుకుని కేసీఆర్ ఆమరణదీక్ష చేయడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చింది.

ఇలా టీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా వచ్చినా తర్వాత జనం గుండెల్లో గూడుకట్టుకున్న సెంటిమెంట్ తో 2014, 2018 ఎన్నికల్లో వరసగా రెండుసార్లు అధికారంలోకి రాగలిగింది. అయితే రెండు సార్లు అధికారంలోకి రావడంతో కేసీఆర్ ఫోకస్ జాతీయ రాజకీయాలపై పడింది. ఆయన ఢిల్లీని శాసించాలనుకున్నారు.

### - 2023 ఎన్నికలకు ముందు

అదే రాష్ట్రంలో పార్టీ పాలిట శాపంగా మారిందంటారు. 2023 ఎన్నికలకు ముందు అంటే 2022 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో గెలవాలని, మహారాష్ట్ర,ఒడిశా, ఏపీలలో సీట్లు సాధించాలనుకున్న గులాబీ బాస్ కు 2023 ఎన్నికల్లో ప్రజలు ఝలక్ ఇచ్చారు. దీంతో నేతలు కూడా ఎక్కువ మంది టీఆర్ఎస్ ను ఇంటి పార్టీగా భావించారని, బీఆర్ఎస్ వల్లనే ఓటమి చెందామని పలువురు నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో జరిగే బహిరంగ సభలో తిరిగి బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

# కులం గురించి మాట్లాడితే సహించేది లేదు: గడ్కరీ

- ఎవరైనా కుల వివక్ష గురించి మాట్లాడితే సహించేదిలేదన్న నితిన్ గడ్కరీ
- కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని సూచన
- కులం, మతం, భాష ఆధారంగా ఎవరూ గొప్పవారు కాలేరన్న గడ్కరీ



**నాగపూర్ (ప్రశ్న న్యూస్ )** కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత నితిన్ గడ్కరీ కుల వివక్షపై కీలక వ్యాఖ్యలు చేశారు. నాగపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా కుల వివక్ష గురించి మాట్లాడితే సహించేది లేదన్నారు. కుల మతాలు, భాష తదితరాల ఆధారంగా సమాజంలో ఎవరిపైనా వివక్ష చూపరాదని అన్నారు. ఎవరైనా కులం, మతం, భాష ఆధారంగా గొప్పవారు కాలేరని, వారికి ఉన్న గుణాలతోనే గొప్ప వారు అవుతారని నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తి కులమతాలు, భాష, లింగ వివక్షకు అతీతంగా ఎదిగినప్పుడే గొప్ప వారు కాగలరని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పిన మాటలు అందరికీ స్ఫూర్తిదాయకమని గడ్కరీ పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588